Follow: @ANNTELUGU
REGISTERED NUMBER APTEL/2014/58382
27-02-2026
# మహా పత్రిక
ANN తెలుగు
తిరుపతి, హైదరాబాద్ సంపుటి- 23 సంచిక- 60 పేజీలు-04 వెల-రూ.6
PUBLISHED FROM TIRUPATI | HYDERABAD శుక్రవారం WWW.EPAPER.MAHAADAILY.COM

టాప్ న్యూస్

## మోదీ అన్ స్టాపబుల్



- ఇన్ స్టాలో 10 కోట్ల మంది ఫాలోవర్స్
- వరల్డ్ లో ట్రంప్ కంటే మోదీకే క్రేజ్
- ట్రంప్ కు 4.3 కోట్ల మందే

02


## ఇందిరమ్మ రాజ్యం అంటే ఇళ్ళు కూల్చడమా?



- ఖమ్మం కూల్చివేతలపై కేటీఆర్ ఫైర్
- ముగ్గురు మంత్రులే కారణం

02

## కేటీఆర్ అండ్ కో శవాల మీద పేలాలు ఏరుకుంటున్నారు



- మంత్రి పొంగులేటి ధ్వజం
- ఖమ్మం పేదలకు అండగా ఉంటాం

02

# ఐదు రాష్ట్రాల్లో పవన్ పార్టీ



### జనసేన .. పెద్ద ప్లానింగే

- పక్కా లెక్కలతో సభ్యత్వ నమోదుకు శ్రీకారం
- సినిమా ఇమేజ్.. సనాతన ధర్మ ఇమేజ్ కలిసొస్తుందన్న అంచనాలు
- మహారాష్ట్ర ఎన్నికల్లో పవన్ ప్రచారానికి ఫుల్ క్రేజ్..
- ప్రచారం చేసిన ప్రతీచోటా గెలుపు
- తమిళనాడులోనూ ఫుల్ క్రేజ్.. పోటీకి సై అంటున్న తమిళనేతలు

**మహా, ప్రత్యేకం:** జనసేనాని పవన్ కల్యాణ్ ఐదురాష్ట్రాలపై గురి పెట్టారు. పవనుడు పంచముడు.. అనేలా ఐదురాష్ట్రాల అసెంబ్లీ ల్లో అడుగుపెట్టేలా ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతున్నారు. ఎవరు వారించినా.. సైలెంట్ గా తెలంగాణలో ల్యాండయిన జనసైని-కులు అరంగేట్రం చేసి చూపించారు. మీ అడుగులు కాదు.. మీ బొమ్మతో మీ ఆశయాలు చెప్పి గెలిచేస్తాం అని జనసైనికులు చాటారు. రాజకీయాల్లో సరికొత్త మార్పు కోసం జనసేనాని పవన్ కల్యాణ్ వ్యూహాత్మకంగా సాగుతున్నారు. సంస్థాగతంగా పార్టీని పటిష్ఠం చేయడమే లక్ష్యంగా, 'మెంబర్‌షిప్ టు లీడర్‌షిప్' అనే శక్తి-మంతమైన నినాదంతో మూడో విడత క్రియాశీలక సభ్యత్వ నమోదుకు నేడు జనసేన శ్రీకారం చుట్టింది. ఇప్పటివరకు పిఠాపురం నియోజకవర్గానికే పరిమితమైన ఈ కార్యక్రమం, గురువారం నుండి విస్తృత రూపం దాల్చనుంది. కేవలం ఆంధ్రప్రదేశ్ కే పరిమితం కాకుండా తెలంగాణ, కర్ణాటక, తమిళనాడుతో పాటు మహారాష్ట్రలో-నూ తన ఉనికిని చాటుకోవాలని పార్టీ అధిష్ఠానం నిర్ణయించడం రాజకీయ వర్గాల్లో సంచలనంగా మారింది. మిగతా 2లో

# వంద నియోజకవర్గాల్లో తెలంగాణ పబ్లిక్ స్కూళ్ళు

## ఆరుట్ల మోడల్‌లో ఈ ఏడాదే ప్రారంభం

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టీకరణ.. గవర్నమెంట్ స్కూల్ స్టూడెంట్స్ కు శుభవార్త
### బ్రేక్‌ఫాస్ట్ తో పాటు ప్రతి విద్యార్థికి పాలు.. భారతీయ విద్యాభవన్ తరహాలో హైదరాబాద్ లో 12 స్కూళ్ళు
### సీఎంకు సమగ్ర నివేదిక అందించిన రాష్ట్ర విద్యా కమిషన్

**హైదరాబాద్, మహా :**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వందనియోజకవర్గాల్లో తెలంగాణ పబ్లిక్ స్కూళ్లను ఈ ఏడాది నుంచి ప్రారంభించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. తరగతి గదులు, క్రీడా మైదానం, ఇతర అన్ని రకాల వసతులు, బోధనా సిబ్బంది, రవాణా సౌకర్యం కలిగి ఉన్న రంగారెడ్డి జిల్లా మంచాల మండలంలోని ఆరుట్ల తెలంగాణ పబ్లిక్ స్కూల్ తరహాలోనే ఈ వంద స్కూళ్లు ఉండాలని ఆదేశించారు. కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో విద్యా శాఖపై సమీక్ష నిర్వహించారు. నాణ్యమైన విద్యకు చిరునామాగా తెలంగాణలోని ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దాలని పేర్కొన్నారు. ఇందుకు ఎంత వ్యయమైనా వెనుకాడేది లేదని చెప్పారు. ఈ సందర్భంగా అధికారులు, ఇంజినీర్లకు పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు.

**నూతన పాఠశాలల నిర్మాణం పూర్తి కావాలి..**

కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ పరిధిలో ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ పాఠశాలల తరహాలో నిర్మించాలి. వీటి నిర్మాణంలో ఆధునిక సాంకేతికతను వినియోగించుకోవాలని, ఏడాదిలో క్యూర్ పరిధిలో నిర్దేశించుకున్న 12 ఇంటిగ్రేటెడ్ నూతన పాఠశాలల నిర్మాణం పూర్తి కావాలి. హైదరాబాద్‌లోని భారతీయ విద్యా భవన్, జూబ్లీహిల్స్ పబ్లిక్ స్కూళ్లలో ఉండే అన్ని వసతులు ఈ ఇంటిగ్రేటెడ్ పాఠశాలల్లో ఉండాలి. క్యూర్‌లో అప్‌గ్రేడ్ చేయనున్న 17 పాఠశాలలు, అదనపు గదులు, ఇతర వసతులు కల్పించనున్న 164 పాఠశాలల పనుల్లో ఎటువంటి రాజీ పడకూడదు. ప్రభుత్వం ఆధ్వర్యంలో 99 రోజుల పాటు చేపట్టనున్న కార్యక్రమాల్లో వారం రోజులు విద్యా సంబంధిత అంశాలకు కేటాయించాలి. మిగతా 2లో



**బ్రేక్‌ఫాస్ట్‌తో పాటు ప్రతి విద్యార్థికి పాలు**

బ్రేక్‌ఫాస్ట్ తో పాటు ప్రతి విద్యార్థికి పాలు అందజేయాలి. పాలను విజయా డెయిరీ నుంచి సేకరించాలి. విద్యార్థులకు ఎన్ని క్యాలరీలు అందజేస్తున్నామనేది తెలుసుకునేందుకు సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించాలి. పాఠశాల విద్యార్థులకు స్కూల్ యూనిఫాం, పుస్తకాలతో పాటు ఈ ఏడాది నుంచి కిట్ అందజేయాలి. ఆ కిట్‌లో స్కూల్ బ్యాగ్, పెన్నులు, పెన్సిళ్లు, షార్పనర్లు, రంగుల పెన్సిళ్లు, జామెట్రీ బాక్సులు, డిక్షనరీ, బూట్లు, సాక్సులు ఉండాలి. ఇందుకు సంబంధించిన మొత్తాన్ని బడ్జెట్‌లో పొందుపర్చాలి. పాలిటెక్నిక్ కళాశాలలు, ఏటీసీల్లో ఏఐ ఆధారిత కోర్సులు వెంటనే ప్రారంభించాలి. కాలం చెల్లిన కోర్సులను తొలగించాలన్నారు. పాలిటెక్నిక్, ఏటీసీల్లో కోర్సులు పూర్తి చేసిన వారికి వెంటనే వివిధ పరిశ్రమల్లో ఉపాధి అవకాశాలు లభించేలా చూడాలి.



### తెలంగాణ ప్రజలు ఆకలినైనా సహిస్తారు కానీ
## ఆధిపత్యాన్ని స్వీకరించరు
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

వివరాలు 2లో



## ఆదిలాబాద్‌లో ప్రభుత్వ పెద్దల పర్యటన

- చనాకా- కొరాటా పంప్ హౌజ్ పరిశీలించిన ప్రభుత్వ సలహాదారులు
- జూపల్లి, వేం నరేందర్ రెడ్డి, సుదర్శన్ రెడ్డిలకు కంది శ్రీనివాస రెడ్డి గౌరవ సత్కారం

**ఆదిలాబాద్ మహా :** ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రభుత్వ సలహాదారులు పి. సుదర్శన్ రెడ్డి, వేమ్ నరేందర్ రెడ్డి ఆదిలాబాద్ జిల్లాలో పర్యటించారు. భోరజ్ మండలంలోని చెనాకా కోరట బ్యారేజ్ పంపు హౌస్ ను సందర్శించారు. హైదరాబాద్ నుండి ప్రత్యేక హెలికాప్టర్‌లో మిగతా 2లో




## హైకోర్టులో జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డులపై విచారణ

### ఏప్రిల్ 30 వరకు గడువు పొడిగింపు

**హైదరాబాద్, మహా :** రాష్ట్రంలో జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ, అక్రిడిటేషన్ కార్డుల నిబంధనల మార్పులపై తెలంగాణ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ దాఖలు చేసిన పిటిషన్‌ను గురువారం హైకోర్టు విచారించింది. ఈ సందర్భంగా ప్రస్తుత అక్రిడిటేషన్ కార్డుల గడువును 2026 ఏప్రిల్ 30 వరకు కొనసాగించాలని ఆదేశించింది. మిగతా 2లో

## పెళ్లి బంధంతో ఒకటైన విజయ్- రష్మిక




### తమ పెళ్లి ఫొటోలను సోషల్ మీడియాలో పంచుకున్న రష్మిక
### అతడే నా భర్త అంటూ విజయ్ పై భావోద్వేగ పోస్ట్

పెళ్ళి బంధంతో టాలీవుడ్ స్టార్ కపుల్ విజయ్ దేవరకొండ- రష్మిక మందన్నపెళ్లి బంధంతో ఒక్కటయ్యారు. ఫిబ్రవరి 26న వీరి పెళ్లి బంధుమిత్రుల మధ్య అంగరంగ వైభవంగా జారింది. ఉదయపూర్ లో జరిగిన ఈ పెళ్లికి సంబంధించిన ఫోటోలను విజయ్- రష్మిక సోషల్ మీడియా ద్వారా పంచుతున్నారు. కొన్నేళ్లుగా సాగుతున్న ప్రేమ ప్రయాణానికి అధికారికంగా ముగింపు పలుకుతూ, సినీ అభిమానులంతా ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న శుభవార్తను నటి రష్మిక మందన్న స్వయంగా ప్రకటించారు. తన ప్రియుడు, స్టార్ హీరో విజయ్ దేవరకొండతో ఏడడుగులు నడిచానని, ఇకపై అతడే తన భర్త అని ప్రపంచానికి పరిచయం చేశారు. తమ సంప్రదాయ వివాహ వేడుకకు సంబంధించిన అందమైన ఫోటోలను ఇన్‌స్టాగ్రామ్ వేదికగా పంచుకుంటూ, విజయ్‌పై తనకున్న ప్రేమను అక్షర రూపంలో ఆవిష్కరించారు. ఈ పోస్ట్ క్షణాల్లోనే సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.ఉదయ్‌పూర్‌లోని ఐటీసీ మెమెంటోస్‌లో చాలా తక్కువ మంది కుటుంబసభ్యులు, బంధు మిత్రుల మధ్య ఈ పెళ్లి వేడుక జరిగింది. - మహా నెట్ వర్క్

### హాయ్ మైలవ్స్..

"హాయ్ మై లవ్స్.. ఇప్పుడు మీకు నా భర్తను పరిచయం చేస్తున్నాను! మిస్టర్ విజయ్ దేవరకొండ!!" అంటూ రష్మిక తన సుదీర్ఘ పోస్ట్‌ను ప్రారంభించారు. "నిజమైన ప్రేమంటే ఎలా ఉంటుందో, మనతో మనం ప్రశాంతంగా ఉండటం ఎలాగో నాకు నేర్పించిన వ్యక్తి ఇతడే. పెద్ద కలలు కనడం సరైందేనని, నేను ఊహించిన దానికంటే ఎక్కువే సాధించగలనని ప్రతిరోజూ నాకు గుర్తుచేస్తూ, నిరంతరం ప్రోత్సహించిన వ్యక్తి" అని విజయ్ తన జీవితంలో పోషించిన పాత్రను వివరించారు. అతడి గురించి ఓ పుస్తకమే రాయొచ్చని చమత్కరించారు. ఓ మహిళగా నేను ఎలా ఎదగాలని అనుకున్నానో, ఆ విధంగా మారగలిగానంటే అందుకు విజయ్ నే కారణమని స్పష్టం చేశారు. "అందరిముందు డ్యాన్స్ చేయకుండా నన్ను ఎప్పుడూ ఆపలేదు. స్నేహితులతో కలిసి ప్రయాణం చేయడం ఎంత అద్భుతంగా ఉంటుందో చూపించాడు. మిగతా 2లో



## జింబాబ్వేపై భారత్ భారీ విజయం

### టీ20 వరల్డ్ కప్ సెమీస్ ఆశలు సజీవం
### బ్యాటింగ్‌లో 256 పరుగుల భారీ స్కోరు చేసిన టీమిండియా


02

## రేవంత్ మార్క్

భారీగా ఐఏఎస్ ల బదిలీలు

- పరిశ్రమల శాఖకు ఎన్. శ్రీధర్..రాహుల్ బొజ్జాకు.. సీఎంవో పొలిటికల్
- ఎం.హనుమంతరావుకు గోదావరి పుష్కరాల బాధ్యతలు
- కీలక అధికారులకు ప్రమోషన్లు
- జిల్లాల కలెక్టర్లకు స్థానచలనం.. హన్మకొండ, మెదక్, వికారాబాద్, జనగామ సహా పలుజిల్లాల కలెక్టర్ల బదిలీ

03

# ఐదు రాష్ట్రాల్లో పవన్ పార్టీ

(మొదటిపేజీ తరువాయి)

పవన్ కల్యాణ్ నిలబడతాడు.. గెలుస్తాడు.. గెలిపిస్తాడు అని ఇపుడు దేశమంతా నమ్ముతోంది. 100శాతం స్ట్రైక్ రేట్ తో దేశంలో ఎవరూ చేయని రికార్డు చేసిన పవన్ కల్యాణ్ ఇపుడు పొరుగు రాష్ట్రాల్లోనూ హవా చాటేందుకు సై అంటున్నారు. మహారాష్ట్ర ఎన్నికల్లో పవన్ ప్రచారానికి ఫుల్ క్రేజ్ లభించగా, ఆయన ప్రచారం చేసిన అన్ని నియోజకవర్గాల్లో బీజేపీ, శివసేన కూటమి అభ్యర్థులు గెలుపొందారు. ఇక తమిళనాడులో పవన్ క్రేజ్ కు అంతేలేదు. అది ఆంధ్రా, తెలంగాణనా.. తమిళనాడా అన్నంతగా ఉంటుంది. బెంగుళూరులోనూ తెలుగువారి డామినేషన్.. పవన్ క్రేజ్ సరేసరి. సనాతన ధర్మం కోసం పవన్ నిలబడ్డతీరు, రాజకీయ పరిణతి భవిష్యత్తులో దక్షిణభారత రాజకీయాల్లో కీలక పాత్ర పోషించేదిశగా వ్యూహాత్మక అడుగులు వేస్తున్నారు. ఐదు రాష్ట్రాల్లో జనసేన సంచలనాలు క్రియేట్ చేయడం ఖాయమని, తెలుగునాట ఆవిర్భవించి ఇతర రాష్ట్రాల్లో సక్సెస్ అయిన పార్టీగా జనసేన చరిత్ర క్రియేట్ చేయడం ఖాయమన్న అంచనాలున్నాయి.

**స్పష్టమైన లక్ష్యం**

రాబోయే పార్టీ ఆవిర్భావ దినోత్సవం నాటికి భారీ స్థాయిలో సభ్యులను చేర్చుకోవడం ద్వారా కేడర్ బలాన్ని ప్రదర్శించాలని అధినేత పవన్ కల్యాణ్ స్పష్టమైన లక్ష్యాన్ని నిర్దేశించారు. కేవలం సభ్యత్వాలు తీసుకోవడమే కాకుండా, కార్యకర్తల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ భారీ ఇన్సూరెన్స్ ప్యాకేజీని ప్రకటించింది. సభ్యత్వం తీసుకున్న వారికి రూ. 5 లక్షల రూపాయల ప్రమాద బీమాతో పాటు, ప్రమాదవశాత్తు శాశ్వత వైకల్యం సంభవిస్తే రూ. 2 లక్షల రూపాయలు, గాయపడితే రూ. 50 వేల రూపాయల ఆర్థిక సాయం అందించేలా పక్కా ప్రణాళికను సిద్ధం చేసింది. వసూలైన సభ్యత్వ రుసుమును పూర్తిగా పార్టీ కార్యకర్తల సంక్షేమం కోసమే వినియోగించడం ద్వారా కేడర్‌లో భరోసా నింపే ప్రయత్నం చేస్తోంది.

**మూడు వర్గాలుగా..**

పార్టీ నిర్మాణంలో క్రమశిక్షణను పెంచేందుకు సభ్యత్వాన్ని ఈసారి మూడు విభిన్న వర్గాలుగా విభజించారు. ఉద్యమి, సాధక్, ప్రదాత అనే పేర్లతో కార్యకర్తల పనితీరు, నిబద్ధత ఆధారంగా ఈ వర్గీకరణ సాగనుంది. ఇప్పటికే గత రెండు విడతల్లో విజయవంతంగా 13 లక్షల మందికి పైగా సభ్యులను నమోదు చేసుకున్న జనసేన, ఈ మూడో విడత ద్వారా రికార్డు స్థాయి సంఖ్యను చేరుకోవాలని భావిస్తోంది. సిద్ధాంతాల ప్రచారం, గ్రామ స్థాయి నుండి పార్టీ బలోపేతమే ధ్యేయంగా సాగుతున్న ఈ సభ్యత్వ డ్రైవ్‌ను పవన్ కల్యాణ్ స్వయంగా పర్యవేక్షిస్తుండటంతో శ్రేణుల్లో కొత్త ఉత్సాహం నెలకొంది.

# కేటీఆర్ అండ్ కో శవాల మీద పేలాలు ఏరుకుంటున్నారు

## మంత్రి పొంగులేటి ధ్వజం.. ఖమ్మం పేదలకు అండగా ఉంటాం

**హైదరాబాద్, మహా :** బావా, బావమరిది పెయిడ్ ఆర్టిస్టులతో తమ ప్రభుత్వంపై విషం చిమ్ముతున్నారని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధాన ప్రతిపక్ష నాయకులు ఒళ్లంతా విషాన్ని నింపుకుని మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. ఎక్కడ ఏ ఘటన జరిగినా కేటీఆర్ అండ్ కో శవాల మీద పేలాలు ఏరుకుంటున్నారని ఆగ్రహించారు. ఏ ఎన్నికలొచ్చినా కాంగ్రెస్ ప్రజాదరణ పొందుతుందని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ గెలుపును జీర్ణించుకోలేక బావ, బావమరిది, ఫాంహౌస్ నాయకులు.. ప్రజలు అసహ్యించుకునేలా మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. గురువారం హైదరాబాద్ వేదికగా మీడియాతో మంత్రి పొంగులేటి మాట్లాడారు. పేదలు కాంగ్రెస్ పేటెంట్ అని వ్యాఖ్యానించారు. తమది పేదల ప్రభుత్వమని తెలిపారు. తెలంగాణ హైకోర్టు ఆర్డర్ మేరకు వెలుగుమట్లలో భూదాన్ భూముల లోని నిర్మాణాలను కూలగొట్టింది వాస్తవమేనని చెప్పుకొచ్చారు. వెలుగుమట్లలో 2023లో బీఆర్ఎస్ కూడా అక్కడ ఇళ్లు కూలగొట్టిందని ప్రస్తావించారు. ఖమ్మంలో నష్టపోయిన నిరుపేదలందరికీ న్యాయం చేస్తామని భరోసా కల్పించారు. అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని మాటిచ్చారు. కేటీఆర్ అండ్ కో చేసే గ్లోబల్ ప్రచారాన్ని ఎవరు నమ్మొద్దని మంత్రి



పొంగులేటి శ్రీనివాసరెడ్డి సూచించారు

**సీబీఐకి అప్పగిస్తే విచారణ ఎందుకు చేయట్లే?**

ప్రాజెక్టులు, నదీ జలాలపై దుష్ప్రచారం చేస్తున్నారని ఆగ్రహించారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి సీఎంగా ఉన్నప్పుడే తక్కువ ఖర్చుతో ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు పనులు ప్రారంభించారని ప్రస్తావించారు. ఈ ప్రాజెక్టు పనుల కోసం రూ.5, 600కోట్లు ఖర్చు చేశారని తెలిపారు. అలాంటి ప్రాజెక్టు కాదని వారి అకౌంట్లు నింపుకోవడానికి కాళేశ్వరం కట్టారని మండిపడ్డారు. బీఆర్ఎస్ అధికారంలో ఉండగా 162 టీఎంసీలు లిఫ్ట్ చేసి 60 టీఎంసీలు తిరిగి సముద్రంలోకి వదిలేశారని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. అద్భుతమని చెప్పిన కాళేశ్వరం ప్రాజెక్టు కేసీఆర్ అధికారంలో ఉండగానే పేకమేడలా కూలిందని ఎద్దేవా చేశారు. పిల్లర్లు కుంగిపోయాయని.. బ్యారేజీలు లీక్ అయ్యాయని అన్నారు. కమిషన్‌తో విచారణ జరిపిస్తే వారి గట్టు రట్టు అయిందన్నారు. సీబీఐ విచారణకు అప్పగిస్తే ఇప్పటి వరకు కేంద్రం నుంచి ఎలాంటి స్పందన లేకపోవడం దురదృష్టకరమని చెప్పుకొచ్చారు. అది బీజేపీ, బీఆర్ఎస్ బంధానికి నిదర్శనమని అన్నారు.

**అసెంబ్లీకి రమ్మంటే రారు..**

ప్రతిపక్ష నాయకుడు కేసీఆర్ అసెంబ్లీకి రమ్మంటే రారని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. తెలంగాణ హక్కులు వదులుకోమని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారని అన్నారు. అయినా వారి యూట్యూబులతో వంకర మాటలు మాట్లాడుతున్నారని దుయ్యబట్టారు. కేసీఆర్ హయాంలో కమిషన్ వచ్చే పనులు మాత్రమే చేశారని.. అయినా ఆ ప్రాజెక్టులను తాము సరిచేస్తున్నామని చెప్పుకొచ్చారు. వచ్చే నెల 16వ తేదీ నుంచి అసెంబ్లీ ప్రారంభం అవుతోందని.. పారిపోకుండా రండి అన్ని అంశాలపై చర్చిద్దామని సవాల్ విసిరారు. ప్రధాన ప్రతిపక్ష నేత కేసీఆర్ కూడా రావాలని ఛాలెంజ్ చేశారు. కేసీఆర్ స్వార్థం వల్ల రాష్ట్రం 15ఏళ్లు వెనక్కి వెళ్లిందని ఆగ్రహించారు.

# ఇందిరమ్మ రాజ్యం అంటే ఇళ్లు కూల్చడమా?

## ఖమ్మం కూల్చివేతలపై కేటీఆర్ ఫైర్ ముగ్గురు మంత్రులే కారణం

**ఖమ్మం, మహా:** ఇందిరమ్మ రాజ్యం అంటే ఇళ్లు కూలగొట్టడమా? అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. శత్రుదేశం మీద దండయాత్రకి పోయినట్లు 4000 మంది పోలీసులతో పేదల మీద దాడి చేశారని మండిపడ్డారు. ఖమ్మం జిల్లా వెలుగుమట్లలో పర్యటించిన కేటీఆర్ భూదాన్ భూ బాధితులను కలిసి పరామర్శించారు. ప్రభుత్వం తప్పు చేయకపోతే ముగ్గురు మంత్రులు భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర రావులను ఇక్కడికి రమ్మనండి అని సవాల్ చేశారు. ఏ తప్పు జరగక పోతే ఆర్డీవోను ఎందుకు ట్రాన్స్‌ఫర్ చేశారు.. ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఒకడిని బలి పశువు చేసి ప్రభుత్వం తప్పించుకునే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు. 60 ఎకరాలపై ముగ్గురు మంత్రుల కన్ను పడింది. నోటీసులు కూడా ఇవ్వకుండా పేదలను రోడ్డున పడేశారు. అక్రమ సంపాదన కోసం భూదాన్ భూములపై కన్నేశారు. ఖమ్మం జిల్లాలోని ముగ్గురు మంత్రులూ మాయగాళ్లే. ప్రజలు, అధికారుల మధ్య చిచ్చు పెడుతున్నారు. పట్టాలు సక్రమమే.. కాంగ్రెస్ నేతల బుద్ధే వంకర. దేశంలో ఒకప్పుడు ఒరిజినల్ గాంధీలు ఉండేవారు. ఇప్పుడు డూప్లికేట్ గాంధీలు ఉన్నారు. కచ్చితంగా ఇళ్ల కూల్చివేత పాపం ముగ్గురు మంత్రులే. పేదల ఉసురు వారికి తప్పకుండా తగులుతుంది అని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మాజీమంత్రి పువ్వాడ అజయ్, ఎంపీ రవిచంద్ర, నామా నాగేశ్వరరావు, రేగా కాంతారావు తదితరులు పాల్గొన్నారు.

# వంద నియోజకవర్గాల్లో తెలంగాణ పబ్లిక్ స్కూళ్ళు

(మొదటిపేజీ తరువాయి)

ప్రజా ప్రతినిధులు, అధికారులు పాఠశాలలు, కళాశాలలను సందర్శించి అవసరమైన వసతుల కల్పన, ఇతర అంశాలను తెలుసుకొని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి. కృత్రిమ మేథ ప్రపంచాన్ని శాసిస్తున్న నేపథ్యంలో పాఠశాల స్థాయి నుంచి దాని బోధనకు అవసరమైన చర్యలు తక్షణమే చేపట్టాలి. మారుతున్న సాంకేతికతను అందిపుచ్చుకునేలా ఏఐపై ఉపాధ్యాయులు, లెక్చరర్లకు స్వల్పకాలిక శిక్షణ తరగతులు ఏర్పాటు చేయాలి. సాంకేతిక విద్యా విధానంలో అందుకు అనుగుణమైన మార్పులను తీసుకురావాలి. 20262027 విద్యా సంవత్సరం నుంచి అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు బ్రేక్ ఫాస్ట్ అమలు చేయాలి.

**రాష్ట్రంలోని అన్ని విశ్వ విద్యాలయాలకు నిధులు**

రాష్ట్రంలోని అన్ని విశ్వ విద్యాలయాలకు నిధులు కేటాయిస్తాం. ఇప్పటికే ఉస్మానియా యూనివర్సిటీకి రూ.1000 కోట్లు కేటాయించిన నేపథ్యంలో, మిగతా వర్సిటీలకు ఎంత నిధులు అవసరమనే దానిపై నివేదిక సమర్పించాలి. ప్రైవేటు పాఠశాలల్లో ఫీజుల నియంత్రణకు సంబంధించి తెలంగాణ ప్రైవేటు పాఠశాలల ఫీజు రెగ్యులేటరీ మానిటరింగ్ కమిషన్ తమ నివేదికలోని అంశాలను ముఖ్యమంత్రి గారి ముందుంచారు. వివిధ రాష్ట్రాల్లో అమల్లో ఉన్న విధానాలు, తెలంగాణలో తీసుకోవాల్సిన అంశాలను వివరించారు. వివరాలు తెలుసుకున్న అనంతరం జిల్లా స్థాయిలో కలెక్టర్, డీఈవోల నేతృత్వంలో పాఠశాలలను పరిశీలించి ఫీజుల నిర్ణయంపై నివేదిక సమర్పించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. రాష్ట్ర స్థాయిలో రిటైర్డ్ జడ్జి లేదా రిటైర్డ్ చీఫ్ సెక్రటరీ స్థాయిలోని కమిటీ తుది కమిటీగా ఉండి నిర్ణయాలు తీసుకుంటుందని తెలిపారు. అలాగే ఫీజు నియంత్రణకు సంబంధించి విద్యార్థుల తల్లిదండ్రులు, మేధావులు, సామాజికవేత్తల అభిప్రాయ సేకరణకు ముసాయిదాను పబ్లిక్ డొమైన్‌లో ఉంచాలని సూచించారు. ఈ సమావేశంలో విద్యా కమిషన్ సభ్యులు, విద్యా శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎంకు రాష్టంలో విద్యారంగ ప్రగతికి తీసుకోవాల్సిన చర్యలపై కీలక నివేదిక అందించారు.

## తెలంగాణ ప్రజలు ఆకలినైనా సహిస్తారు కానీ

# ఆధిపత్యాన్ని స్వీకరించరు

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**హైదరాబాద్, మహా :** తెలంగాణ ప్రజలు ఆకలినైనా సహిస్తారు కానీ ఆధిపత్యాన్ని స్వీకరించరని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. పాలకులకు వ్యతిరేకంగా కొట్లాడేవారు శ్రీమంతులు కాదని పేర్కొన్నారు. సమక్క, సారక్క, కాకతీయులు ఆధిపత్యానికి వ్యతిరేకంగా పోరాడారని గుర్తుచేశారు. హైదరాబాద్‌లోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో ట్రైనింగ్ పూర్తి చేసుకున్న గ్రూప్-1, 2 అధికారుల వీడ్కోలు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఇందులో 271 మంది గ్రూప్-1, 171 మంది గ్రూప్-2 అధికారులు, 51 మంది మిలటరీ ఇంజినీరింగ్ సర్వీస్ ఉద్యోగులు ఉన్నారు. గ్రూప్1 పరీక్షలను నిర్వహించి నియామక పత్రాలను అందించామన్న సీఎం ప్రశ్నాపత్రాలు జిరాక్స్ సెంటర్లలో అమ్మకుండా ప్రభుత్వం తరఫున చర్యలు తీసుకున్నామని స్పష్టం చేశారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను ప్రక్షాళన చేసి ఉద్యోగ నియామకాలు చేపట్టామన్నారు. హైకోర్టు నుంచి సుప్రీంకోర్టు వరకు అభ్యర్థుల తరపున పోరాటం చేశామని గుర్తుచేశారు. కోర్టుల్లో వాదనలు బలంగా వినిపించామని రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులను కుటుంబసభ్యులుగా భావిస్తుందన్నారు.

**గ్రూప్ -1 అధికారులు ఐఎఎస్ లు కావాలి**

మెకానికల్‌గా శిక్షణ పూర్తి చేసుకున్న అధికారులను కలవటానికి రాలేదన్న సీఎం ఇదొక భావోద్వేగమని తెలిపారు. చిత్తశుద్ధితో పని చేసి గ్రూప్ 1 అధికారులు ఐఏఎస్‌లుగా ఎంపిక కావాలని చెప్పారు. ఇందులో నుంచి కొద్దిమందే ఐఎఎస్ ఐపీఎస్‌లుగా అవుతారని మీపై ఉన్న బాధ్యతను బాధ్యతాయుతంగా నిర్వహించాలని సూచించారు. ఉద్యోగులను ఉద్దేశించి మన మూలాలు, నేపథ్యం గుర్తుపెట్టుకుని ప్రజలకు సేవ చేయాలని సూచించారు.

**హైదరాబాద్‌కే హార్వర్డ్**

నిరుద్యోగుల నుంచి ఉద్యోగులుగా మారిన వారందరూ ఇప్పుడు తల్లిదండ్రులను మంచిగా చూసుకోకపోతే తన ఆలోచన విఫలం అయినట్లుగానే భావిస్తానని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తల్లిదండ్రులను చూసుకోకపోతే వారి జీతాల నుంచి 10 నుంచి 15 శాతం కోత విధించే పాలసీని రాబోయే అసెంబ్లీలో ప్రవేశపెడతామన్నారు. ఈ మధ్య తాను కూడా హార్వర్డ్ యూనివర్సిటీలో స్టూడెంట్‌గా వెళ్లానన్న సీఎం ఎంసీహెచ్ఆర్డీ హార్వర్డ్ మధ్య ఎంవోయూ చేస్తానని ప్రకటించారు. మరో ఆరు నెలల్లో హార్వర్డ్ యూనివర్సిటీ ఎంసీహెచ్ఆర్డీకి రాబోతుందన్నారు.

# మోదీ అన్ స్టాపబుల్

- ఇన్ స్టాలో 10 కోట్ల మంది ఫాలోవర్స్
- వరల్డ్ లో ట్రంప్ కంటే మోదీకే క్రేజ్
- ట్రంప్ కు 4.3 కోట్ల మందే

**మహా :** ప్రధానమంత్రి "నరేంద్ర మోదీ" కి ప్రపంచ దేశాల్లో ఎంత పాపులారిటీ ఉంది అనేది ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ప్రస్తుతం భారతదేశం ప్రపంచంలోనే వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశంగా భారత్ నిలుస్తోంది. నాన్ స్టాప్ గా పదిహేనేళ్ళ అధికారంతో మోదీ క్రేజ్ కూడా వరల్డ్ గా వైల్డ్ గా పెరుగుతోంది. ప్రతిరోజు ఏదో ఒక రికార్డు సృష్టించే నరేంద్ర మోదీ నేడు ప్రముఖ సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ అయినటువంటి ఇంస్టాగ్రామ్ లో 10 కోట్ల మంది ఫాలోవర్స్ తో తొలి వరల్డ్ లీడర్ గా ఒక సెన్సేషన్ క్రియేట్ చేశారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్నటువంటి ప్రధాన మంత్రులలో భారత ప్రధాని నరేంద్ర మోదీ అందరికంటే ఎక్కువ మంది ఫాలోవర్లతో రికార్డు సృష్టించారు. 10 కోట్ల మంది ఫాలోవర్స్ తో నరేంద్ర మోదీ మొదటి స్థానంలో ఉండగా అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ 4.3 కోట్ల మంది ఫాలోవర్స్ తో రెండవ స్థానంలో నిలిచారు. ఇక మూడవ స్థానంలో ఇండోనేషియా అధ్యక్షుడు ప్రబోవో సుబియం 1.5 కోట్ల మంది ఫాలోవర్స్ తో నిలిచారు. ఆ తరువాత బ్రెజిల్ అధ్యక్షుడు లూలా 1. 44 కోట్ల మంది ఫాలోవర్స్ తో నాలుగో స్థానంలో నిలిచారు. దీంతో ప్రపంచవ్యాప్తంగా ఇతర నేతలతో పోలిస్తే మోదీకి రెట్టింపు కంటే ఎక్కువ మంది ఫాలోయింగ్ ఉండడం చాలా విశేషంగా అనిపిస్తుంది. ప్రపంచ దేశాలు నేడు మన దేశ ప్రధాని నరేంద్ర మోదీని ప్రశంసిస్తున్నాయి.

# జింబాబ్వేపై భారత్ భారీ విజయం

## టీ20 వరల్డ్ కప్ సెమీస్ ఆశలు సజీవం

## బ్యాటింగ్‌లో 256 పరుగుల భారీ స్కోరు చేసిన టీమిండియా



**మహా:** టీ20 ప్రపంచకప్‌లో సెమీస్ రేసులో నిలవాలంటే తప్పక గెలవాల్సిన మ్యాచ్‌లో టీమిండియా స్ఫూర్తిదాయక ప్రదర్శన చేసింది. చెన్నైలోని ఎంఏ చిదంబరం స్టేడియం వేదికగా జరిగిన సూపర్8 మ్యాచ్‌లో జింబాబ్వేపై 72 పరుగుల భారీ తేడాతో ఘన విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్‌లో పరుగుల వరద పారించిన భారత్, ఆ తర్వాత బౌలింగ్‌లోనూ రాణించి టోర్నీలో తమ సెమీఫైనల్ ఆశలను సజీవంగా ఉంచుకుంది. భారత్ నిర్దేశించిన 257 పరుగుల భారీ లక్ష్య ఛేదనలో జింబాబ్వే 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 184 పరుగులు మాత్రమే చేయగలిగింది. ఓపెనర్ బ్రియాన్ బెన్నెట్ అద్భుత పోరాటపటిమ కనబరిచాడు. ఓవైపు వికెట్లు పడుతున్నా, ఏమాత్రం బెదరకుండా భారత బౌలర్లను ఎదుర్కొన్నాడు. కేవలం 59 బంతుల్లో 8 ఫోర్లు, 6 సిక్సర్లతో అజేయంగా 97 పరుగులు చేసి ఒంటరి పోరాటం చేశాడు. మరో ఓపెనర్ మరుమణి (20) నెమ్మదిగా ఆడగా, కెప్టెన్ సికందర్ రజా (31) కాసేపు బెన్నెట్‌కు సహకరించాడు. బెన్నెట్, రజా క్రీజులో ఉన్నంతసేపు జింబాబ్వే స్కోరు బోర్డు ముందుకు కదిలింది. కానీ, అప్పటికే సాధించాల్సిన రన్‌రేట్ భారీగా పెరిగిపోవడంతో వారిపై ఒత్తిడి పెరిగింది. రజా ఔటైన తర్వాత జింబాబ్వే ఓటమి ఖాయమైంది. బెన్నెట్ పోరాటం కేవలం ఓటమి అంతరాన్ని తగ్గించడానికి మాత్రమే ఉపయోగపడింది. భారత బౌలర్లలో అర్ష్‌దీప్ సింగ్ అద్భుతంగా రాణించి 4 ఓవర్లలో కేవలం 24 పరుగులిచ్చి 3 కీలక వికెట్లు పడగొట్టాడు. అక్షర్ పటేల్, వరుణ్ చక్రవర్తి, శివమ్ దూబే చెరో వికెట్ తీశారు. అంతకుముందు టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన భారత్ నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 256 పరుగుల భారీ స్కోరు సాధించింది. యువ ఓపెనర్ అభిషేక్ శర్మ (30 బంతుల్లో 55) అద్భుతమైన హాఫ్ సెంచరీతో శుభారంభం అందించాడు. సంజూ శాంసన్ (24), ఇషాన్ కిషన్ (38), కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ (33) కూడా వేగంగా ఆడారు. చివర్లో హార్దిక్ పాండ్యా (23 బంతుల్లో 50*), తిలక్ వర్మ (16 బంతుల్లో 44*) ఆకాశమే హద్దుగా చెలరేగారు. వీరిద్దరూ కేవలం 31 బంతుల్లోనే 84 పరుగుల అజేయ భాగస్వామ్యం నెలకొల్పి జట్టు స్కోరును 250 దాటించారు. ఈ విజయంతో భారత్ తన సెమీస్ అవకాశాలను మెరుగుపరుచుకుంది. సెమీఫైనల్‌కు అర్హత సాధించాలంటే తమ తదుపరి మ్యాచ్‌లో వెస్టిండీస్‌పై తప్పక గెలవాల్సి ఉంటుంది. ఈ మ్యాచ్ మార్చి 1న జరగనుంది. అటు, జింబాబ్వేపై టీమిండియా విజయంతో... దక్షిణాఫ్రికా జట్టుకు సెమీస్ బెర్తు ఖరారైంది.



# ఇచ్చిన వాగ్దానాన్ని నిలబెట్టుకున్న సర్పంచ్

## ఆడబిడ్డ పెళ్లికి సర్పంచ్ బుజ్జి గోపాల్ నాయక్ 51,000 నగదు అందజేత

**రాజేంద్రనగర్, మహా :** సర్పంచ్ ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానాలలో ఒకటి ఆడపడుచుకు అండగా ఉంటానన్న వాగ్దానాన్ని మదనపల్లి కొత్త తండా సర్పంచ్ పాత్లా వత్ బుజ్జి గోపాల్ నాయక్ నిలబెట్టుకున్నారు. శంషాబాద్ మండలం మదనపల్లి కొత్త తండాలో గురువారం జరిగిన పెళ్లిలో 51000 రూపాయలను ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తో కలిసి నూతన సర్పంచ్ పాత్లా వత్ బుజ్జి గోపాల్ నాయక్ వధువు తల్లిదండ్రులకు అందజేశారు. సర్పంచ్ ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానాన్ని నిలబెట్టుకన్నారు. నగదు అందించిన సర్పంచ్ కు వదువు తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు గణేష్ గుప్తా, నిరటి రాజు, చంద్రారెడ్డి, దేవా నాయక్, మహేందర్ ముదిరాజ్, జిల్లా ఆనంద్, గ్రామపంచాయతీ వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధితో దేశాభివృద్ధి: సంజీవరెడ్డి



- ప్రజా పాలనలో పేదోడి కల నెరవేరింది
- రాష్ట్ర దేశాభివృద్ధి కాంగ్రెస్తోనే సాధ్యం
- లింగంపల్లి గ్రామ సర్పంచ్ అమ్మనబోలు సంజీవరెడ్డి

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి మహా:** మనోరాబాద్లో నూతన ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులను సర్పంచ్ సంజీవరెడ్డి ప్రారంభించారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో, గురువారం మంచాల మండలం, లింగంపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని మనోరాబాద్లో పేదలకు అందించిన ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ చేసి పనులు ప్రారంభించిన గ్రామ సర్పంచ్ అమ్మానబోలు సంజీవ రెడ్డి మాట్లాడుతూ.... దేశానికి గ్రామాలు పట్టుకొమ్మలని, గ్రామాలు అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుందని ఆయన అన్నారు, స్థానిక ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ఆధ్వర్యంలో, పైలెట్ ప్రాజెక్టు కింద లింగంపల్లి గ్రామాన్ని తీసుకోవడం జరిగింది. గ్రామ అభివృద్ధి కోసం పలు సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని సంజీవరెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి నేటి వరకు లింగంపల్లి గ్రామంలో 59 ఇందిరమ్మ ఇల్లు పేదలకు అందించడం జరిగిందని పేర్కొన్నారు. పేదోడి సొంతింటి కల నెరవేరిందని, పేదల పక్షాన ఉండే ప్రభుత్వం ఒక కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఆయన గంటాపదంగా చెప్పారు. పంచాయతీ ఎన్నికలలో ఉప సర్పంచ్ తో కలిసి ఇచ్చిన మాట ప్రకారం. గెలిచిన రెండు నెలల్లో గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించడం జరుగుతుందని ఆయన అన్నారు. మునుముందు పంచాయతీ అధికారులను, పాలకవర్గంతో సమన్వయం చేసుకుంటూ గ్రామాన్ని మరింత అభివృద్ధి చెందేలా, ప్రజలకు రావాల్సిన సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని సర్పంచ్ అన్నారు. పగడాల దశరథ లావణ్య మాట్లాడుతూ లింగంపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని వార్డులన్నింటిని అభివృద్ధి చేసి జిల్లాలోని గ్రామాన్ని ప్రథమ స్థానంలో ముంచుతామని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ వార్డ్ మెంబెర్ పంతంగి కృష్ణ, గ్రామస్తులు పలువురు పాల్గొన్నారు..

# ప్రభుత్వ పాఠశాలల్లో బస్సు సౌకర్యం ఉండాలి

- తెలంగాణ విద్యాకమిషన్ నివేదికలో అనేక అంశాలపై సిఫార్సులు
- విద్యాకమిషన్ ఛైర్మన్ ఆకునూరి మురళి

**హైదరాబాద్, మహా :** తెలంగాణ రాష్ట్ర విద్యావిధానం పై రాష్ట్ర విద్యా కమిషన్ ఛైర్మన్ ఆకునూరి మురళి, కమిషన్ సభ్యులు సీఎం రేవంత్ రెడ్డికి నివేదిక సమర్పించారు. అనంతరం ఆకునూరి మురళి మీడియాతో మాట్లాడుతూ 305 స్కూళ్లను సందర్శించామని తెలిపారు. కేవలం పాఠశాల విద్యలోనే 52 అంశాలతో కూడిన నివేదికను రేవంత్ రెడ్డికి సమర్పించినట్లు చెప్పారు. విద్యార్థులు, తల్లిదండ్రులు, టీచర్లతో 46 సమావేశాలు జరిపామని అన్నారు. తెలంగాణ పబ్లిక్ స్కూల్ పెట్టాలని సిఫార్సు చేశామని, విద్యార్థులను దృష్టిలో పెట్టుకుని నివేదికను రూపొందించామని తెలిపారు. ప్రైవేటు స్కూళ్లలో ఫీజులపై కొన్ని సిఫార్సులు చేశామని, స్కూల్ డిస్ట్రిక్ ఉండాలని కొన్ని సిఫార్సులు చేశామని, ఒకటో తరగతి నుంచి మూడు భాషల విధానం ఉండాలని సిఫార్సు చేశామని ఆకునూరి మురళి అన్నారు. గతంలో ఆరుట్ల స్కూల్‌లో 600 మంది ఉండేవారని, ప్రస్తుతం ఆరుట్ల స్కూల్‌లో 1,600 మంది విద్యార్థులకు పెరిగారని గుర్తు చేశారు. ప్రతి మండలంలో రెండు ప్రభుత్వం పాఠశాలల్లో బస్సు సౌకర్యం ఏర్పాటు చేయాలని సీఎం చెప్పారని తెలిపారు.

# హైకోర్టులో జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డులపై విచారణ

(మొదటిపేజీ తరువాయి)

ఈ పిటిషన్‌లో, జీఓ 252 మరియు సవరించిన జీఓ 103 వల్ల జర్నలిస్టుల వృత్తి కార్యకలాపాలు, సదుపాయాలపై ప్రతికూల ప్రభావం పడుతుందని ఫెడరేషన్ పేర్కొంది. పిటిషనర్ తరపున ప్రముఖ న్యాయవాది అడ్వొకేట్ బర్కత్ అలీ ఖాన్ వాదనలు వినిపించారు. విచారణ సందర్భంగా స్పెషల్ అడ్వకేట్ జనరల్ కోర్టుకు వివరణ ఇస్తూ, జర్నలిస్టుల వృత్తి కార్యకలాపాలకు ఆటంకం కలగకుండా ఉండేందుకు తాత్కాలికంగా రెండు నెలల పాటు అక్రిడిటేషన్ కార్డుల గడువు పొడిగిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ వాదనలను రికార్డులోకి తీసుకున్న హైకోర్టు, ప్రస్తుత అక్రిడిటేషన్ కార్డులు 2026 ఏప్రిల్ 30 వరకు చెల్లుబాటు అవుతాయని స్పష్టం చేసింది. అలాగే, జీఓ 252 మరియు సవరించిన జీఓ 103పై లేవనెత్తిన అభ్యంతరాలపై ప్రభుత్వం పూర్తి స్థాయి వివరణ సమర్పించాలని ఆదేశించింది. తదుపరి విచారణను నాలుగు వారాల తర్వాతకు వాయిదా వేసింది. ఈ మధ్యంతర ఉత్తర్వులతో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అక్రిడిటెడ్ జర్నలిస్టులు ప్రభుత్వ కార్యక్రమాలు, సౌకర్యాలను ఎలాంటి అంతరాయం లేకుండా కొనసాగించవచ్చని పేర్కొంది.

# ఆదిలాబాద్‌లో ప్రభుత్వ పెద్దల పర్యటన

(మొదటిపేజీ తరువాయి)

బయలుదేరిన వారు జిల్లాలోని భీంపూర్, బోరజ్ మండలాల పరిధిలో గల హత్తిఘాట్ పంప్ హౌస్, చనాకాకోరాట బ్యారేజ్ ప్రాంతాలను ఏరియల్ సర్వే ద్వారా పరిశీలించారు. అనంతరం హత్తిఘాట్ పంప్ హౌస్ వద్ద క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రాజెక్టు పనుల పురోగతిని సమీక్షించారు. హత్తీఘాట్ వద్ద వారికి ఆదిలాబాద్ అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి పుష్పగుచ్చాలతో స్వాగతం పలికి శాలువాలతో సత్కరించారు. అనంతరం పలు విషయాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూష సతీష్, ఆత్మ డివిజన్ చైర్మన్ సంతోష్‌రావు , డీసీసీబీ మాజీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మహా పత్రిక
ANN తెలుగు


# రేవంత్ మార్క్


- భారీగా ఐఏఎస్ ల బదిలీలు
- పరిశ్రమల శాఖకు ఎన్. శ్రీధర్
- రాహుల్ బొజ్జాకు.. సీఎంవో పొలిటికల్
- ఎం.హనుమంతరావుకు గోదావరి పుష్కరాల బాధ్యతలు
- కీలక అధికారులకు ప్రమోషన్లు
- జిల్లాల కలెక్టర్లకు స్థానచలనం.. హన్మకొండ, మెదక్, వికారాబాద్, జనగామ సహా పలుజిల్లాల కలెక్టర్ల బదిలీ



**హైదరాబాద్, మహా ;** రాష్ట్రంలో ఐఏఎస్ అధికారుల బదిలీలు భారీగా జరిగాయి. అనేక జిల్లాల కలెక్టర్లను ప్రభుత్వం బదిలీచేసింది. ఒకేసారి 45 మంది ఐఏఎస్ లను బదిలీచేయడం విశేషం. భద్రాద్రి కొత్తగూడెం, హన్మకొండ, మహబూబ్ నగర్, మెదక్, వికారాబాద్ సహా అనేక జిల్లాల కలెక్టర్లను బదిలీచేశారు. గతంలో అంతగా ప్రాధాన్యమివ్వని సింగరేణి ఛైర్మన్ గా పనిచేసిన శ్రీధర్ ను మళ్ళీ టాప్ లీగ్ లోకి తీసుకొచ్చి ఐటీ, పరిశ్రమల శాఖ బాధ్యతలు అప్పగించారు. రాహుల్ బొజ్జాకు సీఎంలో రాజకీయ వ్యవహారాల బాధ్యతలు ఇచ్చారు. వచ్చేఏడాది జరిగే పుష్కరాలను పరిగణనలోకి తీసుకుని యాదాద్రి కలెక్టర్ గా ఉన్న ఎం.హనుమంతరావును ఎండోమెంట్ శాఖకు బదిలీచేయడంతో పాటు గోదావరి పుష్కరాల బాధ్యతలు అప్పగించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పరిపాలనా అవసరాల దృష్ట్యా ఐఏఎస్ అధికారుల విస్తృత స్థాయి బదిలీలు చేపట్టింది. ఈ మేరకు సాధారణ పరిపాలన (ప్రత్యేక విభాగం) శాఖ జీఓ ఆర్.టి. నెం..290 ద్వారా ఉత్తర్వులు జారీ చేసింది. బదిలీల తో పాటు నియామకాల పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి: సంజయ్ కుమార్‌ను పరిశ్రమలు, ఐటీ & వాణిజ్య శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి పదవి నుండి పీఆర్ & ఆర్‌డీ, ఆర్‌డబ్ల్యూఎస్ & ఆర్‌ఎస్‌ఏడీ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా బదిలీ చేశారు.సబ్యసాచి ఘోష్ పదవిని ఫ్లాగ్‌షిప్ సంక్షేమ & అభివృద్ధి పథకాల అమలు విభాగంతో పాటు కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్‌ఆర్) బాధ్యతలతో పునర్నియమించారు.ఎం. దాన కిషోర్‌ను విపత్తు నిర్వహణ విభాగ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా అదనపు బాధ్యతలు అప్పగించారు.ఎన్. శ్రీధర్‌ను ఐటీ & పరిశ్రమల శాఖ ప్రధాన కార్యదర్శిగా నియమించారు. గనులు & భూగర్భశాఖ అదనపు బాధ్యతలు కొనసాగిస్తారు.రాహుల్ బొజ్జాను సాధారణ పరిపాలన శాఖ (రాజకీయ) ప్రధాన కార్యదర్శిగా బదిలీ చేసి, బీసీ సంక్షేమ శాఖ అదనపు బాధ్యతలు అప్పగించారు.ఈ. శ్రీధర్‌ను నీటిపారుదల శాఖ కార్యదర్శిగా నియమించారు.డా. గౌరవ్ ఉప్పల్‌ను ఆర్థిక & ప్రణాళిక శాఖ కార్యదర్శిగా బదిలీ చేసి, తెలంగాణ మెడికల్ సర్వీసెస్ & మౌలిక వసతుల అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ అదనపు బాధ్యతలు అప్పగించారు.బి. విజయేంద్రను మహబూబ్‌నగర్ కలెక్టర్ పదవి నుండి తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ సొసైటీ కార్యదర్శి & షెడ్యూల్డ్ కాస్ట్ డెవలప్‌మెంట్ కమిషనర్‌గా నియమించారు.డి. దివ్యకు ప్రజావాణి రాష్ట్ర నోడల్ అధికారి అదనపు బాధ్యతలు అప్పగించారు.అద్వైత్ కుమార్ సింగ్‌ను తెలంగాణ భవన్, న్యూఢిల్లీ ప్రత్యేక కార్యదర్శిగా నియమించారు.ఎం. హనుమంతరావును ఎండోమెంట్స్ డైరెక్టర్‌గా బదిలీ చేసి, గోదావరి పుష్కరాల ప్రత్యేక అధికారి బాధ్యతలు అప్పగించారు.సిక్తా పట్నాయక్‌ను ఆర్థిక శాఖ ప్రత్యేక కార్యదర్శిగా నియమించారు.సందీప్ కుమార్ ఝాను జనగాం కలెక్టర్‌గా నియమించారు.ఎం.డి. ముషర్రఫ్ అలీ ఫారూఖీని కొత్త డిస్కమ్ చైర్మన్ & ఎండీగా నియమించారు.కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేల సత్పతిని కార్మిక శాఖ ప్రత్యేక కమిషనర్‌గా బదిలీ చేశారు. అనురాగ్ జయంతిని యాదాద్రి భువనగిరి కలెక్టర్‌గా నియమించారు.రాహుల్ రాజ్ పి.ఎస్‌ను సహకార శాఖ ప్రత్యేక కమిషనర్ & సహకార సంఘాల రిజిస్ట్రార్‌గా నియమించారు.భావేష్ మిశ్రాను ఐటీ శాఖ ప్రత్యేక కార్యదర్శిగా పునర్నియమించారు.జితేష్ వి. పాటిల్‌ను టీజీఎస్పీడీసీఎల్ చైర్మన్ & ఎండీగా నియమించారు.రిజ్వాన్ బాషా షేక్‌ను జోగులాంబ గద్వాల్ కలెక్టర్‌గా బదిలీ చేశారు.సంతోష్ బి.ఎం.ను గిరిజన సంక్షేమ డైరెక్టర్‌గా నియమించారు.ప్రతీక్ జైన్‌ను నారాయణపేట కలెక్టర్‌గా బదిలీ చేశారు.హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్‌ను మహబూబాబాద్ కలెక్టర్‌గా నియమించారు.పి. కాత్యాయనీ దేవిని రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్‌గా నియమించారు.జి. ఫణీంద్ర రెడ్డిని నారాయణపేట అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్)గా బదిలీ చేశారు. చిత్ర మిశ్రాను కరీంనగర్ కలెక్టర్‌గా నియమించారు. గరిమా అగ్రవాల్‌ను రాజన్న సిరిసిల్ల కలెక్టర్‌గా నియమించారు.దీపక్ తివారిని వికారాబాద్ కలెక్టర్‌గా నియమించారు.ప్రతిమ సింగ్‌ను మెదక్ కలెక్టర్‌గా నియమించారు.అంకిత్‌ను భద్రాద్రి కొత్తగూడెం కలెక్టర్‌గా నియమించారు. చాహత్ బాజ్‌పాయ్‌ను హనుమకొండ కలెక్టర్‌గా నియమించి, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అదనపు బాధ్యతలు అప్పగించారు.ఖుష్బూ గుప్తాను మహబూబ్‌నగర్ కలెక్టర్‌గా నియమించారు.మంద మకరందును జీహెచ్‌ఎంసీ రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్‌గా బదిలీ చేశారు.ఫైజాన్ అహ్మద్‌ను మెడ్చల్ మల్కాజిగిరి అదనపు కలెక్టర్‌గా నియమించారు.శివేంద్ర ప్రతాప్‌ను హైదరాబాద్ మెట్రో రైల్ లిమిటెడ్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్‌గా బదిలీ చేశారు.పర్మార్ పింకేశ్‌కుమార్ లలిత్‌కుమార్‌ను జీహెచ్‌ఎంసీ కుత్బుల్లాపూర్ జోనల్ కమిషనర్‌గా నియమించారు.ఉమాశంకర్ ప్రసాద్‌ను వికార్‌బాద్ అదనపు కలెక్టర్‌గా నియమించారు. జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్‌ను నాగర్‌కర్నూల్ అదనపు కలెక్టర్‌గా నియమించారు. పి. చంద్రయ్యను మంచిర్యాల అదనపు కలెక్టర్‌గా బదిలీ చేశారు. వై.వి. గణేష్‌ను వరంగల్ అదనపు కలెక్టర్‌గా నియమించారు. అబ్దుల్ హమీద్‌ను సిద్ధిపేట అదనపు కలెక్టర్‌గా నియమించారు. బి. వెంకటేశ్వర్లును నిర్మల్ అదనపు కలెక్టర్‌గా నియమించారు. ఎన్. ఖీమ్యా నాయక్‌ను వనపర్తి అదనపు కలెక్టర్‌గా బదిలీ చేశారు. కె. విద్యాసాగర్‌ను ఇండస్ట్రీ & ఇన్వెస్ట్‌మెంట్ సెల్ & స్పీడ్ అదనపు సీఈఓగా నియమించారు. ఎం.సురేందర్‌ను ప్రజావాణి అదనపు నోడల్ అధికారిగా నియమించారు. ఈ బదిలీలతో రాష్ట్ర వ్యాప్తంగా పరిపాలనలో మార్పులు చోటుచేసుకున్నాయి.

## ఫార్మర్ రిజిస్ట్రేషన్‌తో రైతులకు లబ్ధి

- కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పథకాలకు అర్హులు
- రైతులందరూ తప్పనిసరి ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలి
- ఇబ్రహీంపట్నం మండల వ్యవసాయ అధికారి విద్యాధారి


ఫార్మర్ రిజిస్ట్రేషన్ తో పథకాలకు అర్హులు...

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి మహా:** రైతులు అందరూ ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని వ్యవసాయ అధికారి విద్యాధారి తెలిపారు. ఇబ్రహీంపట్నం మండలంలో 20,418 రైతులకు గాను 8427 మాత్రమే ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవడం జరిగిందని, పీఎం కిసాన్ లబ్ధి దారులు 6506 మంది రైతులుండగా, 3529 మంది రైతులు మాత్రమే ఇప్పటి వరకు రిజిస్టరు చేసుకున్నారని, మిగతా రైతులు కూడా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకుంటే, పిఎం కిసాన్ లబ్ధి ఉండవచ్చని, ఇబ్రహీంపట్నం మండల వ్యవసాయ అధికారి విద్యాధారి తెలిపారు. గురువారం కొంగరకలాన్ లో ఏర్పాటు చేసిన ఫార్మర్ రిజిస్ట్రేషన్ క్యాంపును సందర్శించి, ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకున్న రైతులు తోటి రైతులకు కూడా రిజిస్ట్రేషన్ చేయించుకునే విధంగా తెలపాలని ఆమె రైతులను కోరడమైనది. ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోకపోతే పీఎం కిసాన్ లబ్ధిదారులకు తదుపరి ఇన్స్టాల్మెంట్ పొందలేరని తప్పనిసరి పిఎం కిసాన్ లబ్ధి పొందాలంటే ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరి చేయించుకోవాలని ఆమె రైతులకు హెచ్చరించారు. ఎవరైనా వృద్ధులు వికలాంగులు ఉంటే కుటుంబ సభ్యుల సహకారంతో దగ్గరలోని మీసేవ కేంద్రం వద్ద ఈనెల 28లోపు రిజిస్ట్రేషన్ చేయించి ఇట్టి అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ అధికారి కోరడమైనది. ఫార్మర్ రిజిస్ట్రేషన్ కొరకు భూమి పాస్ బుక్, ఆధార్, ఆధార్ ఓటిపి వచ్చే ఫోన్ తీసుకొని రావాలి. రైతులందరూ ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకొని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాలకు అర్హులు కావాలని, మండల వ్యవసాయ అధికారి విద్యాధారి సూచించడమైనది.



## ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలి

లిమ్స్ ఆసుపత్రిని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తో కలిసి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ప్రారంభించారు

**రాజేంద్రనగర్, మహా ;** శంషాబాద్ లోని లిమ్స్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ను షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తో కలిసి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ గురువారం ప్రారంభించారు.శంషాబాద్ లో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ను లీమ్స్ యజమాన్యం రామరాజు అత్యుత్తమ వైద్య చికిత్స అందరికీ అందుబాటులోకి తేవడం హర్షనీయమన్నారు. మన ప్రాంతానికి సరిపడే అత్యుత్తమ ఆరోగ్య పరికరాలతో సంబంధిత ఆరోగ్య నిపుణులతో కూడిన సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిని ప్రారంభించారు. వైద్యం ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉండేటట్లు యజమాన్యం చూసుకోవాలన్నారు. శంషాబాద్ లోని మూడు లిమ్స్ ఆస్పత్రులను ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తెచ్చారు. ప్రజలకు మెరుగైన వైద్యం అందాలన్నారు. కార్యక్రమంలో పలువురు నాయకులు హాజరయ్యారు.

## న్యాయవాదుల రక్షణ చట్టాన్ని ప్రభుత్వం వెంటనే అమలు చేయాలి



**ఆమనగల్లు, మహా:** న్యాయవాదుల రక్షణ చట్టాన్ని ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని అలంపూర్ నుండి చలో సెక్రటరీయేట్ ముట్టడి కోసం పాదయాత్రతో వెళ్తున్న అలంపూర్ బార్ అసోసియేషన్ న్యాయవాదులను గురువారం ఆమనగల్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు అండే కార్ యాదిలాల్ పాలమాకుల వద్ద కలిశారు. పాదయాత్ర చేస్తున్న న్యాయవాదులను పూలమాలలు శాలువాలతో ఆయన సత్కరించారు. న్యాయవాదుల రక్షణ చట్టం అమలు జరిగే వరకు తమ పోరాటం కొనసాగుతుందని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా కల్వకుర్తి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదుల రక్షణ చట్టం అమలు కోసం కోర్టు ఆవరణలో చేపట్టిన రిలే నిరాహార దీక్షను ఆమనగల్లు న్యాయవాదులతో కలిసి సందర్శించారు. వారికి సంఘీభావం తెలియజేశారు. కల్వకుర్తి బార్ అసోసియేషన్ దీక్షకు ఆమనగల్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తమ పూర్తి మద్దతు తెలియజేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు కల్వకుర్తి బార్ అసోసియేషన్ అధ్యక్షులు నరేందర్ రెడ్డి,లక్ష్మణ శర్మ,మల్లేపల్లి జగన్, చిందం కృష్ణయ్య, వెంకట్ గౌడ్,ఆంజనేయులు,రామకృష్ణ,ఆంజనేయులు,శివకుమార్,జంగయ్య, ప్రశాంత్,శ్రీకాంత్, మధు, కృష్ణ మల్లేష్ తదితరులు ఉన్నారు.



## వార్డు అభివృద్ధి కోసం కృషి చేస్తా..

15వ వార్డు కౌన్సిలర్ అప్పాల సంధ్యా సురేష్ యాదవ్..

**మొయినాబాద్ మహా:** కొత్తగా ఏర్పడిన మొయినాబాద్ మున్సిపాలిటీలో 15వ వార్డు సభ్యురాలుగా అప్పాల సంధ్యా సురేష్ యాదవ్ ను గెలిపించిన వార్డు ప్రజల అభివృద్ధి కోసం పాటుపడతానని, అప్పాల సంధ్యా సురేష్ యాదవ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా మొయినాబాద్ మండలంలోని అజ్జీపూర్ గ్రామ మాజీ ఉప సర్పంచ్ నాగార్జున చారి నూతనంగా ఏర్పడిన అవార్డు సభ్యులు నాయకులు అత్తయ్య, మద్యపాగ శ్రీను, రాజేష్ గౌడ్ తదితరులు కలిసి అప్పాల సంధ్యా సురేష్ యాదవ్ ను సన్మానించారు. ఈ సందర్భంగా సంధ్యా సురేష్ యాదవ్ మాట్లాడుతూ.. ప్రజలు నమ్మి గెలిపించినందుకు 15వ వార్డు అభివృద్ధి కోసం కృషి చేస్తానని పేర్కొన్నారు. 15వ వార్డులో ప్రజలకు ఎలాంటి సమస్యలు రాకుండా ముందు జాగ్రత్తగా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## విధి నిర్వహణలో చేసిన సేవలు చిరస్థాయిగా నిలుస్తాయి




**ఆమనగల్లు, మహా :** ఉద్యోగులు విధి నిర్వహణలో చేసిన సేవలు ప్రజల మదిలో చిరస్థాయిగా నిలుస్తాయని ఆమనగల్లు, కడ్తాల్ సీఐలు జానకిరామ్ రెడ్డి, గంగాధర్లుచెప్పారు. ఆమనగల్లు ఎస్ఐగా విధులు నిర్వహిస్తూ సైబరాబాద్కు బదిలీ అయిన వెంకటేశ్ను గురువారం ఆమనగల్లులో ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. అంకితభావంతో విధులు నిర్వహించి భవిష్యత్తులోఉన్నత పదవులు సాధించాలని ఆకాంక్షించారు. ఎస్ఐలు వరప్రసాద్, సీతారాంరెడ్డి సిబ్బందిపాల్గొన్నారు.

## ప్రమాదాలను నివారించేందుకే కంటి పరీక్షలు

ట్రాన్స్ పోర్ట్ డ్రైవర్లకు కంటి పరీక్షలు చేయించిన పోలీసులు




**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి మహా:** రోడ్డు ప్రమాదాల నివారణకై వాహన చోదకులకు కంటి పరీక్షలు నిర్వహించిన, ఇబ్రహీంపట్నం ట్రాఫిక్ పోలీసులు. ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనర్ జి. సుధీర్ బాబు, ఆదేశాల మేరకు ఏరైవ్ ఎలైవ్ అనే కార్యక్రమంలో భాగంగా, గురువారం ఇబ్రహీంపట్నం ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో, సుమా ఐ క్లినిక్ లో ట్రాన్స్ పోర్ట్ వాహన డ్రైవర్లకు, సర్కిల్ ఇన్స్పెక్టర్లు జితేందర్ రెడ్డి, మహేందర్ రెడ్డిల సమక్షంలో ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహించి, రోడ్డు ప్రమాదాలు, భద్రతలపై అవగాహన కలిగించారు.. డ్రైవర్ల దృష్టి మెరుగుపరిచి రోడ్డు ప్రమాదాలను నివారించడానికి, వారి వల్ల ఇతరుల ప్రాణాలకు ప్రమాదం వాటిల్లకుండా, ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని ట్రాఫిక్ సిఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై సూర్య తేజ ఇతర పోలీసు సిబ్బంది, డ్రైవర్లు పాల్గొన్నారు.



## ఆమనగల్లులో గోవింద నామస్మరణ

వైభవంగా వేంకటేశ్వరుని రథోత్సవం!

**ఆమనగల్లు, మహా :** ఆమనగల్లు పట్టణ కేంద్రంలో శ్రీ వేంకటేశ్వర స్వామి రథోత్సవం అత్యంత వైభవంగా, కన్నులపండువగా నిర్వహించబడింది. వివిధ ప్రాంతాల నుండి భారీ సంఖ్యలో తరలివచ్చిన భక్తులుగోవింద నామస్మరణలతో ఆలయ పరిసరాలను మారుమోగిస్తూ భక్తిశ్రద్ధలతో రథాన్ని లాగారు.అంతకుముందు అర్చకులు ఉత్సవ విగ్రహానికి విశేష పూజలు నిర్వహించి, సర్వాంగ సుందరంగాఅలంకరించిన రథంపై ఉంచి ఊరేగించారు.


## ప్రజల గడప వద్దకు పాలన.. సమస్యల పరిష్కారమే మా బాట!



**ఆమనగల్లు, మహా :** ఆమనగల్లు మున్సిపాలిటి పరిధిలోని చంద్రయన్పల్లి తండాలో మున్సిపల్ ఛైర్మన్ డాక్టర్ పత్య నాయక్, కౌన్సిలర్ మల్యా నాయక్ తో కలిసి పర్యటించారు. ఉదయం నడకలో భాగంగా ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్న ఆయన, మౌలిక వసతుల కల్పన తండా అభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని హామీ ఇచ్చారు. ప్రజల సమస్యలపరిష్కారమే తమ ప్రధాన లక్ష్యమని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు.

## సర్వేనెంబర్ 44లో పేద ప్రజలకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలి!

- ఎమ్మెల్యేను కోరిన ఆదిభట్ల గ్రామ ప్రజలు నాయకులు
- సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే రంగారెడ్డి



**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి మహా:** ఆదిభట్ల గ్రామంలోని పేద ప్రజలకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలని ఎమ్మెల్యేను కలిసిన గ్రామస్తులు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈసి శేఖర్ గౌడ్ మామ ఆధ్వర్యంలో, రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం, ఆదిభట్ల గ్రామానికి చెందిన ప్రజలు, స్థానిక ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డిని ఇళ్ల స్థలాల కేటాయింపుపై విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఎన్నికల సమయంలో ఎమ్మెల్యే ఇచ్చిన హామీని గుర్తుచేస్తూ, ఆదిభట్ల గ్రామ రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్ 44లో ఉన్న 10 ఎకరాల ప్రభుత్వ భూమిని, గ్రామ ప్రజలకు ఇళ్ల స్థలాలుగా కేటాయిస్తానని స్పష్టం చేశారు. ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని ఎమ్మెల్యేను కోరారు.

**ఆదిభట్ల సర్వేనెంబర్ 44 సర్కార్ భూమి...?**

ఆదిభట్ల గ్రామ రెవెన్యూ పరిధిలోని సర్వేనెంబర్ 44లోని భూమిపై, గత కొన్ని రోజులుగా కొనసాగుతున్న సీసీఎల్ కేసును కోర్టు కొట్టివేసినట్లు, ఆ భూమి ప్రభుత్వ భూమేనని సీసీఎల్ డిక్లరేషన్ ద్వారా నిర్ధారించబడినట్లు శేఖర్ మామ తెలిపారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే రంగారెడ్డి అతి త్వరలోనే ఆదిభట్ల గ్రామస్తులకు ఇండ్ల పత్రాలు పంపిణీ చేసే కార్యక్రమం చేపడతామని హామీ ఇచ్చారు. గ్రామ ప్రజలు ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆదిభట్ల గ్రామానికి చెందిన పలు పార్టీల నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## గాంధీ సరోవర్ పేరుతో సీఎం రియల్ ఎస్టేట్ వ్యాపారం!



- మూసి బాధితులకు అండగా బిజెపి
- ప్రజల తరఫున పోరాటానికి సిద్ధం
- రేవంత్ ఆలోచనతో నిర్వాసితులు కానున్న ప్రజలు
- బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి (రాజేంద్ర నగర్) మహా:** మూసీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్ట్ పేరుతో రేవంత్ రెడ్డి సర్కార్ రియల్ ఎస్టేట్ చేస్తూ అరాచకం సృష్టిస్తున్నారని బిజెపి చీఫ్ రామచంద్రారావు ఆరోపించారు. భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మూసీ గోస... బీజేపీ భరోసాతో ఇండ్లు కోల్పోతున్న బాధితులకు బాసటగా బీజేపీ తలపెట్టిన పరామర్శ యాత్రలో రాముచందర్ రావు, చేవెళ్ల పార్లమెంట్ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డితో కలిసి రాజేంద్ర నగర్ నియోజకవర్గ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్సీ అంజిరెడ్డి ఎమ్మెల్సీ కొమురయ్య, జిల్లా మాజీ అధ్యక్షులు బొక్క నరసింహారెడ్డి, జిల్లా అధ్యక్షులు రాజ భూపాల్ గౌడ్, పార్టీ ముఖ్య నాయకులతో కలిసి మధు పార్క్ అపార్ట్మెంట్ వాసులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో గాంధీ సరోవర్ అనే పేరుతో ప్రాజెక్ట్ చేపట్టి, రేవంత్ రెడ్డి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారని ఆయన ధ్వజమెత్తారు. మూసీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్ట్ పేరుతో రేవంత్ రెడ్డి సర్కార్ అరాచకం చేస్తుందన్నారు.

**బాధితుల కుటుంబాలకు అండగా బిజెపి...**

ఎట్టి పరిస్థితుల్లో బాధితుల కుటుంబాలకు అన్యాయం జరగకుండా వారికి బీజేపీ పార్టీ చట్ట పరంగా అన్ని విధాలుగా అండగా ఉంటుందని, మధు పార్క్ అపార్ట్మెంట్ వాసులకు బరోసా కల్పించారు. సుమారు 450 ఫ్లాట్లు కలిగిన అపార్ట్మెంట్, బండ్లగూడ జాగీర్ విగ్నేశ్వర కాలనీ, కేకే కాలనీలలో సుమారు 100 కుటుంబలు రోడ్డులో పడతాయి. వెంటనే పనులను వెనక్కి తీసుకోవాలి. ప్రజల కొరకు ఎంత దూరమైన వెళ్లి ప్రజలకు నష్టం కలగకుండా పోరాడుతామన్నారు. మధు పార్క్ రిడ్జ అపార్ట్‌మెంట్స్ నివాసితుల స్థితి చూస్తుంటే మనసు కలిచివేస్తోందిన్నారు. దేశ సేవ చేసిన మాజీ సైనికులు, రిటైర్డ్ ఉద్యోగులు, మధ్యతరగతి ప్రజలు తమ జీవితకాలం సంపాదనను ధారబోసి ఇక్కడ ఫ్లాట్లు కొనుగోలు చేసి ఇళ్లు నిర్మించుకున్నారు. చట్టబద్ధంగా అన్ని అనుమతులు ఉన్నా, రాత్రికి రాత్రే నిబంధనలు మారుస్తూ వారిని అక్రమదారులుగా చిత్రించడం అత్యంత దుర్మార్గపు చర్య అన్నారు. బఫర్ జోన్‌ను 12 మీటర్ల నుండి 50 మీటర్లకు పెంచి, వారిని రోడ్డున పడేయాలని చూడటం నిరంకుశత్వం. వ్యవస్థపై నమ్మకంతో పన్నులు చెల్లిస్తూ జీవిస్తున్న ప్రజలను భయభ్రాంతులకు గురిచేయడం ప్రభుత్వ అనాలోచిత వైఖరికి నిదర్శనం అన్నారు. బాధిత కుటుంబాలను పరామర్శించి,బిజెపి పార్టీ పూర్తి మద్దతు ఉంటుందన్నారు. ప్రక్రియను వెనక్కి తీసుకునే వరకు వెనక్కి తగ్గే ప్రసక్తి లేదన్నారు. అపార్ట్మెంట్ వాసులకు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## సురక్షితంగా ప్రయాణించండి

- ట్రాఫిక్ నియమాలు పాటించండి
- ట్రాఫిక్ అరేవ్ అల్లైవ్ అవగాహన సదస్సులో సీఐ ప్రమోద్ కుమార్

**రాజేంద్రనగర్ మహా ;** ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ ట్రాఫిక్ పోలీసులకు సహకరించండి. శంషాబాద్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం ట్రాఫిక్ సిఐ ప్రమోద్ కుమార్ వాహనదారులకు ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కల్పించారు. రెండో విడత అరేవ్ అల్లేవ్ కార్యక్రమంలో భాగంగా 22 నుంచి 28 వరకు వాహనాదారులకు ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన సదస్సులు నిర్వహిస్తామన్నారు. శంషాబాద్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వెజిటేబుల్ మార్కెట్ వద్ద వాహనదారులకు హెల్మెట్ ధరించడంతో ప్రమాదాల నుండి ప్రాణాలను రక్షించడంలో దాని ప్రాముఖ్యత, మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల జరిగే దుష్పరిణామాలను వాహనదారులకు వివరించారు. ఆటో, క్యాబ్ డ్రైవర్లు వేగాన్ని నియంతించుకొని వరుస క్రమంలో, యూటర్న్ లో చూసుకొని రోడ్డును క్రాస్ చేస్తున్న పాదాచారులను గమనిస్తూ డ్రైవింగ్ చేయాలి. మనల్ని మనం కాపాడుకుంటూ ఇతరులను రక్షించే బాధ్యత మనపై ఉందన్నారు. ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ ట్రాఫిక్ పోలీసులకు సహకరించండి. కార్యక్రమంలో ఎస్సై అనిల్ కుమార్ ట్రాఫిక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లతో పేదల సొంతింటి కల సాకారం





ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

**రాజేంద్రనగర్, మహా ;** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల ను శంషాబాద్ మండలం మదనపల్లి కొత్త తండా, శంకరాపూర్ గ్రామాల్లో నిర్మాణం పూర్తి చేసుకున్న గృహాలను గురువారం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మండల అధికారులు, లబ్ధిదారులతో కలిసి ప్రారంభించారు. లబ్ధిదారులకు వారి ఇంటి తాళాలను అందజేశారు. నిరుపేదలకు సొంత గూడు కల్పించాలనే ఉన్నత ఆశయంతో ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తోంది. అర్హులైన ప్రతి పేదవాడికి సొంతింటి కలను నిజం చేయడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తెలిపారు. రాజకీయాలకు అతీతంగా, నిజమైన పేదలందరికీ దశలవారీగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తాము. ఎవరూ ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. సొంత ఇల్లు లభించడంతో లబ్ధిదారులు ఎమ్మెల్యే కి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల అధికారులు, గ్రామ సర్పంచులు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



## జంగారెడ్డిపల్లి సమస్యలపై కౌన్సిలర్ గళం

కమిషనర్‌కు వినతిపత్రం సమర్పణ

**ఆమనగల్లు, మహా:** ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని జంగారెడ్డిపల్లి గ్రామంలో నెలకొన్న పలుసమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూకౌన్సిలర్ దుద్దు ఆంజనేయులు యాదవ్ గురువారం మున్సిపల్ కమిషనర్ శంకర్కు వినతిపత్రం అందజేశారు. గ్రామంలో సీసీ రోడ్లు ,అండర్ డ్రైనేజీ వ్యవస్థ, తాగునీటి ఎద్దడి వంటి సమస్యలతో పాటు శ్మశాన వాటికలో స్నానపు గదులు, వాటర్ ట్యాంకుల నిర్మాణం చేపట్టాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## రష్మిక మెడలో మూడు ముళ్లు వేసిన విజయ్ దేవరకొండ



హీరో విజయ్ దేవరకొండ హీరోయిన్ రష్మిక మెడలో మూడు ముళ్లు వేసేశాడు. రాజస్థాన్‌లోని ఉదయ్‌పుర్ వేదికగా ఉదయం 10:10 గంటలకు కుటుంబ సభ్యులు, పలువురు సన్నిహితుల నడుమ వీళ్లిద్దరూ ఒక్కటయ్యారు. తెలుగు సంప్రదాయం ప్రకారం ఈ వివాహం జరిగింది. ఇదే రోజు సాయంత్రం 4 గంటలకు కన్నడ(కొడవ) సంప్రదాయంలోనూ విజయ్‌రష్మిక పెళ్లి చేసుకోనున్నారు. పెళ్లిలో నో ఫేన్ నిబంధన కారణంగా ఫొటోలు ఇంకేం బయటకు రాలేదు. అధికారికంగా విజయ్‌రష్మిక వాటిని పోస్ట్ చేసేంతవరకు వెయిట్ చేయాల్సిందే. తెలంగాణకు చెందిన విజయ్ దేవరకొండ.. తొలుత చిన్న చిన్న పాత్రలు చేసి గుర్తింపు తెచ్చుకున్నాడు. పెళ్లిచూపులు, అర్జున్ రెడ్డి, గీతగోవిందం చిత్రాలు మంచి పాపులారిటీ తీసుకొచ్చాయి. గీతగోవిందం మూవీలో తనతో పాటు కలిసి నటించిన రష్మికనే ఇప్పుడు విజయ్ పెళ్లి చేసుకున్నాడు. వీళ్లిద్దరూ డియర్ కామ్రేడ్ అనే మూవీ కూడా చేశారు. ప్రస్తుతం 'రణబాలి'లో చాన్నాళ్ల తర్వాత కలిసి నటిస్తున్నారు.

రష్మిక విషయానికొస్తే కర్ణాటకలోని కొడుగు ప్రాంతానికి చెందిన అమ్మాయి. 'కిరిక్ పార్టీ' మూవీతో హీరోయిన్ అయింది. 'ఛలో'తో తెలుగులోకి ఎంట్రీ ఇచ్చింది. తర్వాత మహేశ్ బాబు, అల్లు అర్జున్ తదితర స్టార్ హీరోలతోనూ కలిసి నటించింది. 'పుష్ప' దెబ్బకు ఈమెకు పాన్ ఇండియా క్రేజ్ వచ్చింది. ప్రస్తుతం తెలుగు, తమిళ, హిందీలో వరస సినిమాలు చేస్తూ రష్మిక బిజీగా ఉంది.

విజయ్‌రష్మిక చాన్నాళ్లుగా ప్రేమలో ఉన్నప్పటికీ తమ బంధాన్ని అస్సలు బయటపెట్టలేదు. కానీ సోషల్ మీడియాలో మాత్రం వీళ్లు డేటింగ్, ట్రిప్స్ గురించి ఎప్పటికప్పుడు ఫొటోలు బయటకొస్తూనే ఉండేవి. ఇప్పుడు పెళ్లి బంధంతో దాన్ని అధికారికం చేసేశారు.



## అగ్రహారం సెట్‌లో ఫౌజీ

అగ్ర హీరో ప్రభాస్ ప్రస్తుతం 'స్పిరిట్' 'కల్కి 2' 'ఫౌజీ' చిత్రాల షూటింగ్స్‌లో బిజీగా ఉన్నారు. ఓ సినిమా షెడ్యూల్ పూర్తయిన వెంటనే మరో సినిమా షూట్‌లో జాయిన్ అవుతూ పక్కా ప్లానింగ్‌తో ముందుకెళ్తున్నారు. ఈ నేపథ్యంలో 'ఫౌజీ' సినిమా తాలూకు అప్‌డేట్ వెలువడింది. ఈ పాన్ ఇండియా వార్ డ్రామాకు హను రాఘవపూడి దర్శకత్వం వహిస్తున్నారు. స్వాతంత్రోద్యమ కాలం నాటి ఈ కథలో ప్రభాస్ సైనికుడి పాత్రలో కనిపించనున్నారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ హైదరాబాద్‌లో జరుగుతున్నది. ఇందులో ప్రభాస్‌తో పాటు కథానాయిక ఇమాన్వీ, మిథున్ చక్రవర్తి పాల్గొంటున్నారని తెలిసింది. తాజా షెడ్యూల్ కోసం ఓ అగ్రహారం సెట్‌ని తీర్చిదిద్దారని, అందులోనే కీలక ఘట్టాలను తెరకెక్కిస్తున్నారని సమాచారం. దసరా పర్వదినం సందర్భంగా అక్టోబర్‌లో ఈ చిత్రాన్ని విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. అనుపమ్‌ఖేర్, మిథున్‌చక్రవర్తి, జయప్రద, భానుచందర్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: విశాల్‌చంద్రశేఖర్, ప్రొడక్షన్ డిజైనర్: అనిల్ విలాస్ జాదవ్, నిర్మాణ సంస్థ: మైత్రీ మూవీ మేకర్స్, నిర్మాతలు: నవీన్ యెర్నేని, వై.రవిశంకర్, రచనదర్శకత్వం: హను రాఘవపూడి.

## ప్రభాస్ - బుచ్చిబాబు కాంబో నిజమా?..

సుకుమార్ శిష్యుడిగా పరిచయమైన బుచ్చిబాబు సన తన మొదటి సినిమా ఉప్పెనతోనే ఇండస్ట్రీ దృష్టిని ఆకర్షించాడు. ఆ చిత్ర విజయంతో ఒక్కసారిగా స్టార్ డైరెక్టర్‌గా మారిపోయిన బుచ్చిబాబు, రెండో సినిమాకు కాస్త గ్యాప్ తీసుకున్నా, ఏకంగా మెగా పవర్ స్టార్ రామ్ చరణ్‌తో భారీ ప్రాజెక్ట్ 'పెద్ది'ను తెరకెక్కిస్తున్నాడు. ఈ సినిమా ఇప్పటికే టాలీవుడ్‌లో మంచి బజ్‌ను సృష్టించింది. 'పెద్ది' ఇంకా విడుదల కాకముందే బుచ్చిబాబుకు మరో బిగ్ ఆఫర్ వచ్చిందనే టాక్ ఇండస్ట్రీలో వినిపిస్తోంది. యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ తదుపరి చిత్రానికి బుచ్చిబాబు దర్శకత్వం వహించే అవకాశాలున్నాయని ప్రచారం జరుగుతోంది. ప్రస్తుతం ప్రభాస్ లైనప్ చాలా బిజీగా ఉంది. ఆయన చేతిలో స్పిరిట్, కల్కి 2898 ఏడీ, సలార్ పార్ట్ 2 వంటి భారీ ప్రాజెక్టులు ఉన్నాయి. అయినప్పటికీ, మరో కొత్త కథకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారనే వార్తలు అభిమానుల్లో ఆసక్తి రేకెత్తిస్తున్నాయి.ఇక 'ది రాజాసాబ్' ఫలితం ఆశించినంత రాకపోవడంతో నిర్మాత టీజీ విశ్వ ప్రసాద్‌కు మరో అవకాశం ఇవ్వాలని ప్రభాస్ నిర్ణయించుకున్నారనే టాక్ కూడా వినిపిస్తోంది. ఈ క్రమంలోనే పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌లో మరో భారీ చిత్రం ప్లాన్ చేస్తున్నారట.

'పెద్ది' ఏప్రిల్ 30న విడుదల కానుంది. ఆ సినిమా పనులు పూర్తయ్యాక బుచ్చిబాబు ప్రభాస్ ప్రాజెక్ట్ స్క్రిప్ట్ వర్క్ మొదలుపెడతారని ఇండస్ట్రీ వర్గాలు చెబుతున్నాయి. జానర్, కథా నేపథ్యం వంటి వివరాలు గోప్యంగానే ఉన్నప్పటికీ, ఇది కూడా భారీ బడ్జెట్‌తో రూపొందే పాన్ ఇండియా ప్రాజెక్ట్ అవుతుందనే అంచనాలు ఉన్నాయి. ప్రభాస్ – బుచ్చిబాబు కాంబినేషన్ నిజంగా సెట్ అయితే, అది టాలీవుడ్‌లో మరో సెన్సేషన్ కావడం ఖాయం. అయితే ఈ వార్తలపై అధికారిక ప్రకటన వచ్చే వరకు అభిమానులు వేచి చూడాల్సిందే.




## 'ది కేరళ స్టోరీ 2' విడుదలపై కేరళ హైకోర్టు స్టే..

### సెన్సార్ బోర్డు తీరుపై తీవ్ర ఆగ్రహం

బాలీవుడ్ నుంచి రాబోతున్న వివాదాస్పద చిత్రం 'ది కేరళ స్టోరీ 2' సినిమా విడుదలను నిలిపివేస్తూ కేరళ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ఫిబ్రవరి 27న ఈ చిత్రం విడుదల కావాల్సి ఉండగా.. విడుదలకు ఒక్కరోజు ముందు ఈ చిత్రంపై స్టే విధిస్తూ సెన్సార్ బోర్డు (CBFC) తీరుపై ధర్మాసనం తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా ధర్మాసనం స్పందిస్తూ.. ది కేరళ స్టోరీ 2 చిత్రానికి సర్టిఫికేట్ మంజూరు చేసే సమయంలో సెన్సార్ బోర్డు తన విచక్షణను సరిగ్గా ఉపయోగించలేదని, మతపరమైన అంశాలతో పాటు సామాజిక సామరస్యానికి భంగం కలిగించే అంశాల విషయంలో పాటించాల్సిన కనీస మార్గదర్శకాలను కూడా సెన్సార్ బోర్డ్ పట్టించుకోలేదని కోర్టు అభిప్రాయపడింది. ఈ సినిమా కేరళ రాష్ట్రాన్ని కించపరిచేలా ఉండడమే కాకుండా, తప్పుడు ప్రచారంతో మతాల మధ్య చిచ్చు పెట్టే అవకాశం ఉందని పిటిషనర్లు ఆందోళన వ్యక్తం చేయగా.. కేరళ పేరును వాడుతూ రాష్ట్రానికి సంబంధం లేని కథను చూపించడంపై కోర్టు కూడా అభ్యంతరం వ్యక్తం చేసింది. కేరళ రాష్ట్రం మత సామరస్యానికి ప్రతీక అని, అయితే ఈ చిత్రంతో రాష్ట్రంలో ఏదో విపత్తు జరిగిపోతోందనే తప్పుడు సంకేతాలు పంపిస్తోందని జస్టిస్ బెచు కురియన్ థామస్ ఈ సందర్భంగా కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ నేపథ్యంలో సినిమా సర్టిఫికేషన్‌ను మరోసారి క్షుణ్ణంగా పరిశీలించాలని.. పిటిషనర్లు లేవనెత్తిన అభ్యంతరాలపై రెండు వారాల్లోగా విచారించి నిర్ణయం తీసుకోవాలని సెన్సార్ బోర్డును కోర్టు ఆదేశించింది. మరోవైపు, హైకోర్టు సింగిల్ బెంచ్ ఇచ్చిన ఈ స్టే ఉత్తర్వులను సవాలు చేస్తూ చిత్ర నిర్మాతలు డివిజన్ బెంచ్‌ను ఆశ్రయించేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తుంది.

## ఆగస్టులో భోగి

ఆగస్టులో 'భోగి' సినిమా థియేటర్స్‌లోకి రానుంది. శర్వానంద్ హీరోగా సంపత్ నంది దర్శకత్వంలో రూపొందుతున్న పీరియాడికల్ యాక్షన్ మూవీ 'భోగి'. ఈ చిత్రంలో అనుపమా పరమేశ్వరన్, డింపుల్ హయాతి హీరోయిన్లుగా నటిస్తున్నారు. లక్ష్మీ రాధామోహన్ సమర్పణలో కేకే రాధామోహన్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. 1960 కాలంలో మహారాష్ట్ర – తెలంగాణ సరిహద్దు ప్రాంతం నేపథ్యంలో సాగే సినిమా ఇది. ప్రస్తుతం ఈ సినిమా చిత్రీకరణ హైదరాబాద్‌లో జరుగుతోంది. ప్రత్యేకమైన సెట్‌లో స్టంట్ కొరియోగ్రాఫర్ దిలీప్ సుబ్బరాయన్ నేతృత్వంలో రెండు భారీ యాక్షన్ సీక్వెన్స్‌లను చిత్రీకరిస్తున్నారు మేకర్స్. కాగా, బుధవారం 'భోగి' సినిమా నుంచి శర్వానంద్ ఫస్ట్ లుక్ పోస్టర్‌ను రిలీజ్ చేసి, ఈ సినిమాను ఆగస్టు 28న రిలీజ్ చేయనున్నట్లుగా అధికారికంగా ప్రకటించారు. "ఈ సినిమా కోసం శర్వానంద్ సరికొత్తగా ట్రాన్స్‌ఫార్మ్ అయ్యారు. తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో ఏకకాలంలో ఈ సినిమాను విడుదల చేస్తాం" అని యూనిట్ పేర్కొంది. ఈ సినిమాకు సంగీతం: భీమ్స్ సిసిరోలియో.







## రై రై రారా లోడింగ్..

### రామ్ చరణ్ 'పెద్ది' నుంచి సెకండ్ సింగిల్ అప్‌డేట్

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్, ఉప్పెన ఫేమ్ బుచ్చిబాబు సానా కాంబినేషన్‌లో రూపొందుతున్న భారీ స్పోర్ట్స్ యాక్షన్ డ్రామా 'పెద్ది' చిత్రానికి సంబంధించి క్రేజీ అప్‌డేట్ వచ్చింది. ఇప్పటికే విడుదలైన మొదటి సాంగ్ 'చికిరి చికిరి' చార్ట్‌బస్టర్‌గా నిలవగా, ఇప్పుడు అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న సెకండ్ సింగిల్ 'రై రై రారా' విడుదలకు ముహూర్తం ఖరారైంది. మార్చి 2న ఈ మాస్ సాంగ్‌ను విడుదల చేయనున్నట్లు చిత్ర యూనిట్ ప్రకటించింది. సుమారు 1000 మంది డ్యాన్సర్లతో అత్యంత భారీ స్థాయిలో చిత్రీకరించిన ఈ ఇంట్రడక్షన్ సాంగ్‌లో "నీ అయ్య వడ్డీ... నీ బిడ్డ కడితే... నువ్వేమి పొడిచావనే!! అంటూ సాగే పవర్‌ఫుల్ లిరిక్స్ రామ్ చరణ్ క్యారెక్టర్‌లోని ఊర మాస్ స్వభావాన్ని ఎలివేట్ చేయనున్నట్లు తెలుస్తుంది. ఆస్కార్ విజేత ఏ.ఆర్. రెహమాన్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రం ఏప్రిల్ 30, 2026న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. జాన్వీ కపూర్ కథానాయికగా నటిస్తున్న ఈ సినిమాలో కన్నడ సూపర్ స్టార్ శివరాజ్ కుమార్, జగపతి బాబు, బోమన్ ఇరానీ, దివ్యేందు శర్మ వంటి ప్రముఖ నటీనటులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్, వృద్ధి సినిమాస్ మరియు సుకుమార్ రైటింగ్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ రూరల్ స్పోర్ట్స్ డ్రామాపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి.



## కొడుకు పెళ్లి వేడుకలో ఎమోషనల్ అయిన సచిన్ టెండూల్కర్..

క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ కుమారుడు అర్జున్ టెండూల్కర్ ఓ ఇంటివాడు అవ్వబోతున్న సంగతి తెలిసిందే. అర్జున్ – సానియా చందోక్‌లు త్వరలోనే వివాహం చేసుకోబోతున్నారు. ఈ సందర్భంగా ముకేశ్ అంబానీ కుటుంబం జామ్‌నగర్ ప్రీ వెడ్డింగ్ ఏర్పాటు చేయగా.. ఈ వేడుకల్లో సచిన్ టెండూల్కర్ తన కొడుకు గురించి మాట్లాడుతూ భావోద్వేగానికి గురయ్యాడు. ఒక అబ్బాయి తన జీవిత భాగస్వామిని ఇంటికి పరిచయం చేసినప్పుడే ఆ తండ్రికి తన కొడుకు పెద్దవాడయ్యాడని అర్థమవుతుందని, అర్జున్ తనకు నచ్చిన తోడును ఎంచుకున్నందుకు ఒక తండ్రిగా తనకు ఎంతో గర్వంగా ఉందని ఆయన పేర్కొన్నారు. తమ కుటుంబానికి ఎంతో సన్నిహితులైన అంబానీలు ఈ వేడుకలను ఇంత అద్భుతంగా నిర్వహించడం పట్ల సచిన్ కృతజ్ఞతలు తెలిపారు. మార్చి 5, 2026న ముంబైలో వీరి వివాహం జరగనుండగా.. వధువు సానియా చందోక్ ముంబైకి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త, గ్రావిస్ గ్రూప్ చైర్మన్ రవి ఘాయ్ మనవరాలు. ఆమె స్వతహాగా ఒక ఎంట్రప్రెన్యూర్ కూడా. గత ఏడాది ఆగస్టులో నిశ్చితార్థం చేసుకున్న ఈ జంట పెళ్లికి ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రి అమిత్ షా మరియు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, విపక్షనేత రాహుల్ గాంధీ వంటి హేమాహేమీలను సచిన్ స్వయంగా కలిసి ఆహ్వానించారు. ఐపీఎల్‌లో లక్నో సూపర్ జెయింట్స్ తరపున ఆడుతున్న అర్జున్, తన జీవితంలో కొత్త ఇన్నింగ్స్ ప్రారంభించబోతుండటంతో క్రీడా మరియు వ్యాపార రంగ ప్రముఖులు ఈ వేడుకకు తరలిరానున్నారు.

EDITOR, PRINTER,PUBLISHER AND OWNED BY KANDI RAMACHANDRA REDDY, PRINTED AT 19-12-458, BAIRAGIPATTEDA, TIRUPATHI - 517501, A.P., REGD NO : APTEL/2014/58382. PH NO : 6300992296, Email : mahapathrika2003@gmail.com.
PUBLISHED AT 43/A, MLA Colony, Road No. 12, Banjara Hills, Hyderabad. Telangana- 500034. Corporate Office : 43/A, MLA Colony, Road No. 12, Banjara Hills, Hyderabad. Telangana, IN - 500034